తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
20 జులై 2025
పేజీలు : 8

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు

**రేషన్ కార్డుతో పేద కుటుంబాలకు 10 లక్షల కవరేజితో ఆరోగ్య శ్రీ లబ్ధి : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రుద్రంగి జూలై 19 ( జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో శనివారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు తో పాటు మన ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు.రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల్లో భవిష్యత్తులో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రుద్రంగి మండల కేంద్రంతో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని,30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ఏటీసీ కళాశాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కోటి 50 లక్షలతో గ్రామం మధ్యలో సిసి రోడ్డు నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో నటరాజన్,మాజీ జెడ్పిటిసిలు పొదుపు లింగారెడ్డి, గట్ల మీనయ్య,డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మండల అధ్యక్షుడు తుమ్ జలపతి,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎర్రం గంగ నరసయ్య ,మాడిశెట్టి అభిలాష్, తర్రే లింగం, మాజీ సర్పంచ్ తర్రే ప్రభలత మనోహర్, మండల ఉపాధ్యక్షుడు మనోహర్, కేసిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు ఎర్రం రాజలింగం, దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, పిడుగు లచ్చిరెడ్డి, సూరయ్య, దువ్వక గంగాధర్. జిల్లా అధికారులు, లబ్ధిదారులు, రేషన్ షాప్ డీలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విజ్డం హై స్కూల్ విద్యార్థులు



**రాయికల్: జూలై 19 (జనం సాక్షి):**
మండలంలోని విజ్డం హై స్కూల్ విద్యార్థులు మూడవ శనివారం నో బ్యాగ్ డే స్పెషల్ ప్రోగ్రాం లో భాగంగా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. రైతులతో కలిసి వరి నాటు వేసే విధానాన్ని అడిగి తెలుసుకొని, రైతులతో పాటు నాటు వేశారు, పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి పిల్లలతో పాటు పొలంలో దిగి నాటు వేసి, చిన్ననాటి జ్ఞాపకాలను, రైతుల యొక్క కష్టాన్ని, రైతు విలువను విద్యార్థులకు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పది వేళ్ళు మట్టిలోకి వెళ్తేనే, మనకు అయిదు వేళ్ళు నోటిలోకి వెళ్తాయని,వరి పంట చేతికి రావాలంటే 120 రోజుల శ్రమ, కష్టం ఉంటుందని, వాటిని గుర్తుంచుకుని ఆహారాన్ని వృధా చేయకుండా, తల్లిదండ్రుల కష్టాన్ని మర్చిపోకుండా బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు తద్వారా దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందిస్తాం

- లారీ కుటుంబ సభ్యుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా..
- మీకు అండగా నేనుంటా..ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ లారీ యజమానుల సంక్షేమ సంఘ సభ్యులతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన లారీ యజమానుల సమస్యలను సమీక్షించి..వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ అందుతున్న సంక్షేమ ఫలితాలు తమకూ అందాలని..ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు

మిగతా 2లో

# జీడీకే.11వ గని ఆకస్మీక తనిఖీ..

**ఆర్‌జీ-1ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్..**



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి ఆర్‌జీ-1 పరిధి జీడీకే.11వ గనిని ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ శనివారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు.ముందుగా గని ఏజెంట్ కార్యాలయంలో గనికి సంబంధించిన మ్యాపులను పరిశీలించారు.గని వివిధ సీమ్‌ల ప్యానెల్..గని ప్లాన్‌లను పరిశీలించారు.గని ఉత్పత్తి, ఉత్పాదకతను, గనిలో తీసుకోవల్సిన రక్షణ చర్యలపై వివరించారు.అనంతరం గనిలోని 3వ సీమ్ ఎల్‌హెచ్‌డీ సెక్షన్‌లోని పని స్థలాలను పరిశీలించారు. గనిలోని ఎల్‌హెచ్‌డీ సెక్షన్‌లోని అన్ని పని స్థలాలలో వెంటిలేషన్ ఇన్సుమెంట్స్‌తో గాలి క్వాలిటీ..క్వాంటిటీ చెక్ చేశారు. కార్మికులు అందరూ వెంటిలేషన్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.నడకదూర భారం



## శ్రీ చైతన్యలో అలరించిన చిన్నారుల బోనాలు

**ఆర్మూర్, జులై 19 ( జనం సాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చిన్నారుల బోనాలు కనుల పండుగగా జరిగింది. చిన్నారులు అమ్మవారు, పోతురాజు వేషంలో అందరినీ ఆకట్టుకున్నారు. ఆషాఢ మాసంలో గ్రామ దేవతలైన అమ్మవారి బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. చిన్నారుల రంగురంగుల దుస్తులు పండుగ వాతావరణంలా మారింది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జి శ్రీవిద్య, ఉపాధ్యాయురాలు ప్రవళిక, చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు.

# రోడ్డు పక్కన కోళ్ల వేస్టేజ్

### దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



**ముత్తారంజూలై 19 (జనంసాక్షి)**
ముత్తారం మండలం ఓడేడ్ నుండి గోదావరిఖని ప్రధాన రహదారి పక్కన కొద్దిరోజులుగా కోళ్ల వేస్టేజ్ బస్తాలు నింపి పడి వేయడంతో రోడ్డు మీద వెళ్లే విద్యార్థులలు ప్రజలు, ప్రయాణికులు,వాహనదారులు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పడేసిన జంతు కళేబరాలను పంచాయతీ సిబ్బంది తొలగించడం లేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేషన్ పల్లి మండలం నుండి రహదారిపై నిరంతరం ప్రయాణికులు వెళ్లే మార్గం కావడంతో దుర్వాసన తట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీని పై అధికారులు చర్యలు తీసుకోవాలని,వ్యర్థ పదార్థాలను వేసే వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఈ కోళ్ల వేస్టేజ్ చెత్తను వేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# చింతగుంట గ్రామ ప్రజలు తహసీల్దార్ కు వినతి పత్రం

**కథలాపూర్,జూలై 19( జనం సాక్షి)**
కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామం ప్రజలు తరఫున అన్ని కులాల పెద్ద మనుషులు కలిసి చింతకుంట గ్రామంలో సర్వేనెంబర్ 290 గల స్థలంలో సుమారు 25 ఎకరాల విస్తీర్ణం గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రం గా మరియు రామరాట పోచమ్మ మందిరం కై ఉండగా దీనిని ప్రజల కొనుగోలు కేంద్రంగా కొనసాగిస్తున్నాం కానీ కొందరు చుట్టుప్రక్కన పట్టాదారులు మా ప్రభుత్వ భూమి 290 సర్వే నెంబర్ కొంత భాగం కబ్జా చేసినారు అట్టి స్థలాన్ని మా భూమిని మాకు సర్వే చేసి ప్రభుత్వ భూమి నీ కాపాడండి గ్రామానికి ప్రజలకు ఉపయోగపడేలా చేసి హద్దులు పెట్టగలరని గ్రామ ప్రజలు ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి వినతి పత్రంలో గ్రామ ప్రజలు ఆన్నికలల సంఘం ప్రతినిధులు రావడం జరిగింది





## పాఠశాలలో బోనాల ఉత్సవాలు

పిట్లం,జూలై 19, (జనం సాక్షి) మండల పరిధిలోని తిమ్మనగర్ ఉచ్చతర పాఠశాలలో



శనివారం ఘనంగా బోనాల ఉత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ తెలిపారు. పాఠశాలలో విద్యార్థినులు బోనాలు ఎత్తుకొని చేసిన నృత్యాలు చూపరులను అబ్బుర పరచాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు తెలంగాణ రాష్ట్ర పండుగ అని,ప్రతి సంవత్సరం పాఠశాలలో ఈ పండుగను వేడుకగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజ, నవనీత,లక్ష్మి,స్వర్ణలత,జ్యోతి,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**ఆర్మూర్, జులై 19 ( జనంసాక్షి):**



ఆర్మూర్ పట్టణ శివారు లోని ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థి కళాశాల బయట ప్రాంగణంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి.. నిజామాబాద్ జిల్లా నిజాంసాగర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ (17) సెలవులు ముగించుకుని ఈ నెల 9వ తేదీన బైపిసి ఇంటర్ రెండవ సంవత్సరంలో చేరాడు. శనివారం ఉదయం తోటి విద్యార్థులతో కలిసి మార్నింగ్ వాక్, పలు వ్యాయామాలు ముగించుకున్నాడు. తదుపరి కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఒంటరిగా వెళ్లిన సమయంలో కళాశాల ప్రాంగణం గోడ దూకి బయట నర్సరీలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య ఘటనతో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తోటి విద్యార్థులు బోరున ఏడుస్తూ విలపించారు. ఉరి వేసుకున్న సంఘటన స్థలాన్ని ఆర్మూర్ పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యతో మృతిచెందిన విద్యార్థి ఆత్మహత్యకు పలు కారణాలు వ్యక్తం అవుతున్నాయి. పదవ తరగతి వరకు విద్యార్థి తెలుగు మీడియంలో చదివి, ఇంటర్ లో ఇంగ్లీష్ మీడియం విద్యను అభ్యసించడంతో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో నాలుగు సబ్జెక్టులు తప్పాయి. ఇదే కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది. కళాశాలలో విద్యార్థి ఆత్మహత్యకు ఒక్కరోజు ముందు మానసిక నిపుణులతో విద్యార్థులు ఎలాంటి ఆవేదనలకు, మానసికంగా దృఢంగా ఉండాలని సంకల్పంతో యు కళాశాల విద్యార్థులకు కౌన్సిలింగ్ సమావేశం ఏర్పాటు చేశారు. గురుకుల కళాశాలలో ఉండగా విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడితే ప్రిన్సిపాల్,అధ్యాపకులు ఏం చేస్తున్నారని విద్యార్థి సంఘాలు,బిజెపి నాయకులు ప్రశ్నించారు. ఇంకేమైనా ఉన్నాయన్న కోణంలో ఆర్మూర్ పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు.

# ప్రభుత్వానికి క్షేత్రస్థాయి విద్యారంగ సమస్యలపై సమగ్ర నివేదిక అందిస్తా

### తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 19 (జనంసాక్షి) :**



క్షేత్రస్థాయి విద్యారంగా సమస్యలపై తెలంగాణ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేస్తామని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో క్షేత్రస్థాయి ఉన్నత విద్యారంగ సమస్యలను సమగ్రంగా ప్రభుత్వానికి నివేదించడానికి తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఐఏఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజ్ ని, ఫార్మసి కాలేజ్ ని మంజూరు చేయించాలన్నారు. నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాలను తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోకి తీసుకురావాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని హాస్టల్లో ఉన్న మౌలిక సమస్యలను, ప్రయోగశాలల కొరతను, గ్రంథాలయంలోని పుస్తకాల కొరతను కమిషన్ దృష్టికి తీసుకొచ్చి సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ కోచింగ్ సంస్థలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినారు. తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ విద్యారంగంలో క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. దశాబ్ద కాలంగా విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు నియామకం జరగడంలేదని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2 వేలకు పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాలుగా పదోన్నతి లేక అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని సాంకేతిక కారణాలన్నింటినీ పరిష్కరించి పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. పదోన్నత ఛాన్సర్ నామినీ కోసం ఆరు నెలలుగా ఉత్తర, ప్రత్యుత్తరాలు జరుగుతున్నప్పటికీ ఛాన్సర్ నామినీ నియామకం కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఛాన్సర్ నామినిని నియమించాలని అన్నారు. అకాడమిక్ కన్సల్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంగ కిషన్ మాట్లాడుతూ అకాడమిక్ కన్సల్టెంట్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల రాష్ట్ర సహాయ కార్యదర్శి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫీ రియంబర్స్మెంట్ బకాయిలతో కళాశాలలు కొనసాగించలేమన్నారు. దోస్తు, బకెట్ సిస్టం లాంటి అడ్మిషన్స్ నిబంధనలతో ప్రైవేటు కళాశాలలో మూతపడే స్థితికి వచ్చిందన్నారు. ఫ్రీ రియంబర్స్మెంట్ వెంటనే మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రో. టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రో. ఎం. యాదగిరి, ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ ఎల్ విశ్వేశ్వరరావు లు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ మామిడాల, కంట్రోలర్ ఆచార్యకే సంపత్ కుమార్, ఆడి సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ఆచార్య కనకయ్య, టూ టా జనరల్ సెక్రెటరీ డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ జమీల్ అహ్మద్, తదితర బోధన బోధ నేతర సిబ్బందితోపాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు పెట్టడం లేదని సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన యువకుడు




**నాగిరెడ్డిపేట్, జులై 19 జనంసాక్షి**
వీధి దీపాలు పెట్టడంలేదని ఓ యువకుడు సెల్ఫోన్ టవర్ ఎక్కి శనివారం రాత్రి 8 గంటలకు నిరసన వ్యక్తం చేశారు.దానితో గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఎస్సై భార్గవ్ గౌడ్ సిబ్బందితో కలిసి వెళ్లి సెల్ఫోన్ టవర్ ఎక్కిన గంగరాజును కిందికి దింపారు.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ధర్మ రెడ్డి గ్రామానికి చెందిన జోడు గంగరాజు ఇంటి ముందు వీధి దీపాలు విద్యుత్ అధికారులు  పెట్టడంలేదని గ్రామ శివారులో ఉన్నటువంటి సెల్ఫోన్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారని దానితో విద్యుత్ అధికారులతో మాట్లాడి సెల్ఫోన్ టవర్ ఎక్కిన గంగరాజును కిందికి దింపి కుటుంబసభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు.రెండు రోజుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని విద్యుత్ శాఖ ఏఈ తెలపడం జరిగిందన్నారు.



## కాల్ పోల్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 19 (జనం సాక్షి) :**
నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి రాజశ్రీ జిల్లాలోని మోపాల్ మండలంలో గల కాల్ పోల్ గ్రామంలో నమోదైన జ్వరాల చికిత్స కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి డిస్టిక్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ తుకారం రాథోడ్,డిస్టిక్ సర్వేలెన్సు ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, డిస్టిక్ ఎపిడమాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా. అజ్మల్ మరియు డా. ప్రత్యూష మరియు సిబ్బంది చేత వైద్య బృందాన్ని కాల్ పోల్ గ్రామానికి పంపించి నూతనంగా నమోదు అవుతున్న జ్వరాలపై ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది . అదేవిధంగా ఆశాల ద్వారా జ్వర సర్వేను గృహ సందర్శన ద్వారా చేసి, ప్రతి ఒక్కరికి జ్వరాలపై అవగాహన కలిగించడం జరిగింది. ఇంకా గ్రామంలో నెలకొన్న నీటి నిల్వలను తొలగించడం, యాంటీ లార్వల్ మెజర్స్ నిర్వహించడం, టెమీపాస్ స్ప్రే చేయడంతో పాటు . ఇంకా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. మొత్తం 152 మందికి పరీక్షించి 28 మందికి ఆర్డిటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. వారిలో ఏడుగురికి నిర్ధారణ కోసం తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కి శాంపిల్స్ పంపించారు. యాంటీ లార్వల్ ఆపరేషన్ మొత్తం 105 గృహాలలో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని జ్వరాలు తగ్గేవరకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్య సిబ్బందితోపాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంతి హై స్కూల్ లో బోనాల సంబరాలు

ఆర్మూర్, జులై 19 ( జనం సాక్షి):
ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ కాంతి హైస్కూల్ లో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. అమ్మవారి బోనాలు, పోతురాజు వేషధారణ ,విద్యార్థిని విద్యార్థుల సాంప్రదాయ వస్త్రాలు బోనాల సంబరాన్ని మరింత పెంచాయి.అమ్మవారికి బోనాల మొక్కును చెల్లించి నైవేద్యాలను సమర్పించారు. విద్యార్థిని విద్యార్థుల బోనాల నృత్యాలు మరింత ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి, డైరెక్టర్ శశాంక్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు విలువలనిస్తూ పాఠశాల ముందుకు సాగుతుందని చెప్పారు. పండుగల ప్రాముఖ్యతను విద్యార్థి దశ నుండే తెలియజేయాలన్నారు.విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు  పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

## గుండె జబ్బు బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేత

**ఆర్మూర్, జూలై 19 ( జనం సాక్షి):**
ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన ద్యాగల భువనేశ్వర్ గుండె జబ్బుతో బాధపడుతూ సర్జరీ కోసం నిమ్స్ ఆస్పత్రిలో చేరారు.వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు,ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డికి విన్నవించారు.వెంటనే శాస్త్ర చికిత్స కోసం స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి రూ.2 లక్షల 50 వేలు అతని భార్య సువర్ణకు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ వారి కార్యాలయంలో అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులు ఎల్ఓసి కాపీ ఇప్పించిన పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ

**బంగారం వెండి నగదు ఎత్తుకెళ్లిన దుండగులు**

**ఘటన స్థలాలను పరిశీలించిన సిఐ, ఎస్ఐ సిసిఎస్ ఎస్ఐ**

**పోలీసులు క్లూస్ దర్యాప్తు వేగవంతం**

**అప్రమత్తంగా ఉండాలి ప్రజలకు పోలీసులు**

సదాశివనగర్ జూలై 19 (జనం సాక్షి)
తాళాలు వేసిన ఇళ్ళని లక్ష్యంగా చేసుకొని దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. సదాశివనగర్ మండలంలోని మర్కల్ మరియు ధర్మారావుపే ట్ గ్రామాల్లో నిన్న రాత్రి కొంద రు గుర్తు తెలియని దుండగు లు తాళం వేసి ఉన్న ఇళ్ల తాళా లు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు.ఈ సంఘటనపై సమాచారం అందుకున్న సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్ స్థానిక ఎస్సై పుష్ప రాజ్ ,సి సి ఎస్ ఎస్ ఐ ఉస్మాన్ పోలీస్ సిబ్బందితో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు . దొంగతనాలు జరిగిన ఇళ్లను పరిశీలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా క్లూస్ టీం, ఫింగర్‌ప్రింట్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు. అదనంగా, సిసిఎస్ కామారెడ్డి వారి సహకారంతో సీసీటీవీ ఫుటేజ్‌లు మరియు ఇతర టెక్నికల్ అసిస్టెన్స్ తీసుకున్నారు.ఇతర గ్రామాలలో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాళం వేసి ఇళ్లకు వెళ్లే వారు తమ విలువైన వస్తువులను పొరుగు వారికైనా, లేకపోతే తమతో తీసుకెళ్లాలనే సూచనలు పోలీస్ శాఖ తరపున తరచూ గ్రామాల్లో చాటింపు, వాట్సాప్ గ్రూపుల్లో ద్వారా తెలియజేస్తున్నామన్నారు. తాళం వేసి ఇంటిని వదిలి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ సంఘటనపై సదాశివనగర్ సీఐ , ఎస్ఐ , సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్ మరియు వారి సిబ్బంది క్లూస్ టీం సహాయంతో దర్యాప్తును వేగవంతంగా చేపట్టారు. త్వరలోనే నిందితులను గుర్తించి వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తమ ఇంటిని తాళం వేసి వదిలి వెళ్లే ముందు పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా మర్కల్ గ్రామంలో గుర్రపు మహేష్ ఇంట్లో రెండు తులాల పుస్తె మట్టెలు అర తులం కమ్మలు 1,20,000 నగదు తో పాటు అతని కి చెందిన కిరాణా దుకాణం గల్లా పెట్టే లోంచి 20,000, గుజ్జ శాంత అనే మహిళ ఇంట్లో 20 వేలు, ఎర్రవాటి లక్ష్మి ఇంట్లో రెండు తులాల బంగారం 25వేల నగదును దుండగులు ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన దొడ్లే రాజలింగం అనే వ్యక్తి ఇంట్లో అద్దెకు ఉంటున్న ఆంధ్ర మేస్త్రి రెడ్డి ఇంటి తాళం పగలగొట్టారు. అలాగే  ధర్మారావుపేట్ గ్రామానికి చెందిన జహీరా బేగం అని మహిళా ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డట్టు బాధితులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు .

## ఆయిల్ పామ్ సాగులో కొత్త శకం

**- మార్లపేట రైతులకు ఒప్పంద పత్రాల పంపిణీ**

**బోయిన్ పల్లి జులై 19 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల, మార్లపేట గ్రామంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మొదటి గెలల కోత కొనుగోలు కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సోదరులు ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలని కోరుతూ నేను కూడా ఆయిల్ ఫామ్ పంట ను సాగు చేస్తా అని చెప్పారు. అనంతరం కొనుగోలు ఒప్పంద పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు , ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి శేఖర్, జిల్లా ఉద్యాన అధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,తాసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల,మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఉద్యాన శాఖ అధికారులు లోకేష్, గోవర్ధన్, ఏఈఓ రజిత, పంచాయతీ సెక్రెటరీ, ప్రియునిక్ కంపెనీ జనరల్ మేనేజర్ మల్లేశ్వరరావు, జోనల్ మేనేజర్ రోహిత్, జిల్లా మేనేజర్ ప్రేమ్ సాయి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఇందిరమ్మ గృహ నివాసం ప్రొసిడింగ్ పత్రం అందజేత

## ఇచ్చిన మాటకు కట్టుబడిన "ఆది"



**వేములవాడ గ్రామీణం(జనంసాక్షి):** షార్ట్ సర్క్యూట్ తో ఇటీవల ఇల్లు పూర్తిగా దగ్ధమై దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది. వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామనికి చెందిన గొర్రె మైసయ్య, రాజవ్వ దంపతుల ఇల్లు షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా నేలమట్టమయింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ వెంటనే హుటాహుటిన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం కింద 60 వేల రూపాయల ఆర్థిక సహాయం, సొంత ఖర్చులతో నిత్యవసర సరుకులు, బట్టలు అందించారు. నిర్మించుకోవడానికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం మంజూరైన గృహ నివాస ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వయంగా వెళ్లి వారికి అందించారు. అయితే ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఏవేవో హామీలు ఇచ్చి మర్చిపోయాటువంటి ఇలాంటి రోజుల్లో మాట ఇస్తే తప్పనని అర్థమయ్యేలా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చూపిన ప్రత్యేక కృషిపై బాధిత కుటుంబ సభ్యులు ఆనంద భాష్పాలు కార్చరు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల ఎల్లా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాక స్రవంతి హరినందన్ రెడ్డి, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిలక ప్రభాకర్, చిలక భూమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాలు సందర్శించిన వ్యవసాయ అధికారులు..

**వేములవాడ,జులై 19 (జనంసాక్షి):** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యోరూపల్లి గ్రామంలో పత్తి, వరి పంటల పొలాలను వ్యవసాయ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పంటల్లో ఏర్పడిన సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను రైతులకు సూచించారు.వరి నారు మడిలో ఇనుపదాతు లోపం, కాండం తొలుచు పురుగు ఆశించడం గమనించామని అధికారులు తెలిపారు.ఇనుప లోపం నివారణకు: అన్నబేధి 1 గ్రాము/ఎకరం చొప్పున వేయాలని సూచించారు.కాండం తొలుచు పురుగుల నివారణకు: క్లోరాంత్రానిలిప్రోల్ గుళికలు 4 కిలోలు/ఎకరం మోతాదులో వినియోగించాలని సిఫారసు చేశారు.అలాగే పత్తి పంటల్లో రసం పీల్చు పురుగులు ఆశించినట్లు గుర్తించారు.ఇవి నివారించేందుకు ఎసిఫేట్ 1.5 గ్రాములు/లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయమని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతులు అంజి,పకిడే రాములు తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శ్రీసంతోషీ మాతపూజ హెూమం..



**రామగుండం, జనంసాక్షి :** రామగుండం పట్టణం శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయంలోని శ్రీసంతోషిమాత దేవాలయం 50వ సంవత్సరల వార్షికోత్సవ సందర్భంగా 4-00ల నుండి 9-00 వరకు శ్రీసంతోషి మాత అమ్మ వారి పూజ, శనివారం ఉదయం 9-00 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు శ్రీసంతోషీ మాతపూజ హెూమం పురస్కరించుకొని లోకేష్ పెట్రోలియం యజమాని రామ్‌గోపాల్ లోకేష్ కండోయి,శివ సంతోష్ కండోయి ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్, కార్మిక నేత నాయకులు కౌశిక హరి విచ్చేశారు.. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే చందర్‌కి అలాగే కార్మిక నేత కౌశిక హరికి సాధారణంగా ఆహ్వానం పలుకుతూ శాలువాతో సన్మానించారు అనంతరం తీర్థ ప్రసాద వితరణ మరియు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నారాయణదాసు మారుతి,అంతర్గం మండల అధ్యక్షులు సంతోష్, నాయకులు మద్దికుంట శంకర్, శిరంశెట్టి శ్రీనివాస్,ఆర్షణపల్లి శ్రీనివాస్, మాడిశెట్టి రవి, మాచర్ల నరేష్, కత్తరమల నర్సింగ్, కంది శంకర్, పందుల రవి మరియు కార్పొరేషన్ నాయకులు రామరాజు,బుర్రి వెంకటేష్, కోడి రామ కృష్ణ, శివ, మార్వాడి కుల బాంధవులు మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలయ కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..




## విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బోనాల సంబరాలు

**ఎల్లారెడ్డిపేట,జూలై 19,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆషాడం మాసం సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బోనాల ఉత్సవ పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల వేషదారణ, పాత్రలు, బోనాల పండుగ సాంప్రదాయం, సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించారు. వేషదారణలు తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకట్టుకున్నాయి.బోనాల పండుగ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్, ప్రిన్సిపాల్స్ శరత్ కుమార్, సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు దూరం..

✧ వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాధ మహర్షి..

**గోదావరిఖని, జనంసాక్షి :** ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు దూరమవుతాయని ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాధ మహర్షి అన్నాను.శనివారం ఆర్‌జీ-1 ఏరియాలోని ఆర్‌సిఓఎ క్లబ్‌లో సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన మాత రిసేర్చ్ సెంటర్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.కాళ్ళు, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, మలబద్దకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీల వ్యాధులు ఆయుర్వేదంతో నయమవుతాయని వైద్యులు శ్రీ విశ్వనాధ మహర్శి తెలిపారు. ప్రతి నెల నిర్వహించే ఈ శిభిరాన్ని ఉద్యోగులు,స్తానిక ప్రజలు సద్వినియోగించుకోవాలని తెలిపారు.ఇట్టి ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరాన్ని సీనియర్ పిఓ హనుమంతరావు సందర్శించి ఉద్యోగులకు అందుతున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## ఉద్యమ కళాకారునికి నిరాశే మిగిలింది



**రాయికల్ జూలై 19(జనం సాక్షి):** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో వేదికల పైన ధూంధాం కార్యక్రమాలలో పాటలు పాడి,ఆటలాడి తన వంతు పాత్ర పోషించడం జరిగింది.తెలంగాణ సాధనకు కాలికి గజ్జెకట్టి ఆడి పాడిన కళాకారులకు నేడు ఆదరణ లేక కుటుంబ పోషణ భారంగా మారింది. స్వరాష్ట్రం ఏర్పడితే తమకంటూ గుర్తింపు దక్కుతుందని కలలు కన్నారు. కానీ కళాకారులకు క్షేత్రస్థాయిలో గుర్తింపు దక్కలేదని వాపోతున్నారు.(కళాకారులను ఆదుకోవాలి)కళను నమ్ముకొని బతుకుతున్న కళాకారుల జీవితాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పాటనే బతుకుగా మలుచుకొని జీవితాలను సాగిస్తున్న మాకు కళాకారుల కోటలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలి.గత ప్రభుత్వంలో కళాకారునిగా సాంస్కృతి సారథి ఉద్యోగం రాకపోగా,ఈ ప్రభుత్వంలో అర్హత కలిగి ఉండి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో సొంత ఇంటి కల నెరవేరక పోయింది. కావున ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తనకు న్యాయం చేయగలరని అధికారులను కోరడమైనది.

## రేషన్‌కార్డు కోసం తహసీల్దార్ ఆఫీస్ ఎదుట దంపతుల భిక్షాటన..



**వేములవాడ, జులై 19 (జనంసాక్షి):** వేములవాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఓ దంపతులు భిక్షాటన చేసి వినూత్న నిరసన తెలిపారు. తాళ్లపల్లి అక్షయ్-మమత దంప తులు గత మూడు నెలలుగా రేషన్ కార్డు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో ఈ విధంగా నిరసనకు దిగినట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేసిన వారు, ఓపిక పోయి మీడియా ద్వారా మా సమస్యను తెలియజేయడానికి వచ్చాం అన్నారు. విలేకరులు విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత, అధికారుల ప్రతిస్పందనలో మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## వేములవాడలో ఘనంగా 'మెహందీ'

**వేములవాడ, జులై 19 (జనంసాక్షి):** విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ,దుర్గ వాహిని ఆధ్వర్యంలో శనివారం వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో సామూహిక మెహందీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పట్టణ మహిళా మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు రుద్రోజి స్వరూరూప ప్రారంభించారు. గోరింటాకు మహిళా మణులు అందరూ పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు. గోరింటాకు, హిందూ సనాతన ధర్మం ప్రాముఖ్యతను విశిష్టతను వివరించారు. సామూహిక గోరింటాకు ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మహిళలు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యద్యక్షులు చేపూరి అశోక్ , జిల్లా కార్యదర్శి విద్యాసాగర్,గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, గౌరీశెట్టి శ్రీనివాస్, మామిడిశెట్టి శరత్, కటకం ప్రశాంత్ అధిక సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొన్నారు.



# బడిలోనే బ్యాంకు - స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి" ని ప్రారంభించిన డీఈవో

**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :**
నిజమే..! పాఠశాలలో ఏకంగా ఒక బ్యాంకును ప్రారంభించుకున్నారు. విద్యార్థులు..! విచ్చలవిడిగా ఖర్చు చేసి చివరికి అప్పులపాలయ్యే మనుషులను ఈ రోజుల్లో ఎంతోమందిని చూస్తున్నాం.ఆర్థిక క్రమశిక్షణ అదుపుతప్పి ఊబిలో ఇరుకుంటున్న వారు ఎందరో, ఇలాంటి పరిస్థితుల్లో ఓ చక్కని ఆలోచన చేశారు ఆ పాఠశాల ఉపాధ్యాయులు తమ విద్యార్థుల జీవితంలో ఆర్థిక క్రమశిక్షణ అదుపు తప్పకుండా ఉండేందుకు విద్యార్థుల కు పాఠశాల దశ లోనే పొదుపు సూత్రాలు బోధిస్తున్నారు.అందుకోసం విద్యార్థులను సిద్ధం చేశారు ఏకంగా బ్యాంకు ని బడిలో ఏర్పాటు చేశారు. అందులో క్రెడిట్ ఓచర్ , డెబిట్ ఓచర్ నింపడం.లెడ్జర్ నిర్వహించడం లాంటి బ్యాకింగ్ సేవలకోరకు ఒకరు మేనేజర్ గా,మరొకరు అసిస్టెంట్ మేనేజర్ గా,ముగ్గురు క్యాషియర్లుగా,మరో ముగ్గురు అకౌంటెంట్గా, ఓ ఇద్దరు క్లార్కులుగా, నలుగురు హెల్ప్ డెస్క్ సిబ్బంది గా వ్యవహరించనున్నారు.ఖాతాదారులు అయిన విద్యార్థులకు ప్రత్యేకంగా పాస్ బుక్, ఖాతా నంబర్ ఇస్తారు.విద్యార్థులు తాము ఇంటివద్ద నుండి తెచ్చుకున్న డబ్బులను అప్పటికప్పుడు ఖర్చు చేయకుండా వాటిని బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. అవసరం అయినప్పుడు పాస్ బుక్కు తెచ్చుకొని, డెబిట్ ఓచర్ నింపి అవసరం ఉన్న మేరకు డబ్బులు తీసుకుంటారు.ఈ బ్యాంకింగ్ వ్యవహార మొత్తం కూడా బోధనకు ఎలాంటి ఇబ్బంది కలిగించదు, బ్యాంకు పాఠశాల ప్రారంభం కంటే ముందు ఉదయం 8:30కు తెరిచి 9 గంటలకు క్లోజ్ చేస్తారు. ఆ తదుపరి మధ్యాహ్నం లంచ్ టైం లో 12 గంటల 30 నిమిషాల నుండి ఒంటిగంట 15 నిమిషాల వరకు తెరుస్తారు మరో దఫా పాఠశాల ముగిసిన పిదప అంటే సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల తర్వాత తెరుస్తారు. ఈ సమయాల్లో మాత్రమే విద్యార్థులు బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవచ్చు. ఈ రకంగా రూపుదిద్దుకున్న! స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి పేరుతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్రెపల్లి లో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి మాధవిప్రారంబించారు. ఈ సందర్భంగా డీఈవో మాధవి మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులకు పొదుపు సూత్రాలను బోధిస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని, ఇలాంటి బ్యాంకు రాష్ట్రంలో చాలా అరుదుగా ఉంటుందని , పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా చిన్నతనం నుండి ఆర్థిక క్రమశిక్షణ వైపుగా విద్యార్థులను తీర్చిదిద్దడం గొప్ప విషయమని, అలా అలవర్చుకున్న క్రమశిక్షణను విద్యార్థులు తమ జీవితంలో పాటించినట్లయితే సమాజంలో ఆర్థిక నేరాలు కానీ ఇతరత్రా అవకతవకలు కానీ జరిగే అవకాశం ఉండదని , మనిషి ఉన్నంతలో బ్రతకడం ఎలాగో నేర్చుకుంటాడని తద్వారా తన కుటుంబం, పిల్లల ఎదుగుదల సమాజాభివృద్ధి అనే అంశాలపై తగు జాగ్రత్త వహిస్తారని అన్నారు ! ఈ కార్యక్రమాన్ని చేపట్టిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి కవిత గారిని, బ్యాంక్ ఆలోచన చేసి అందుకు విద్యార్థులను సన్నద్ధం చేసిన పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి వెంకటేష్ గారిని , సహకరించిన ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు! అంతకు ముందు ఎ ఎమ్ ఓ , హెచ్ ఎం , గైడ్ టీచర్లు మాట్లాడుతూ ఇలాంటి బ్యాంక్ లు ఇప్పటి వరకు రెండే ఉన్నాయని , ఒకటి జనగామ జిల్లాలో మరోటి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నాయని , కానీ అవి 100 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలు అని , అదే ఎస్ బి జి బ్యాంక్ 207 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల అని , దాంతో రాష్ట్రం లో ఉన్న మూడు బ్యాంక్ లలో ఎస్ బి జి పెద్ద బ్యాంక్ అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## వివేకానంద ఉన్నతపాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :**
పట్టణంలోని,వివేకానంద ఉన్నత పాఠశాలలో, శనివారం బోనాల పండుగను విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకుల బృందం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ భూసారపురవీందర్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయానికి చరిత్రకి ప్రతీక బోనాల పండుగనీ అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ బాలకిషన్ ప్రసాద్, పాఠశాల డైరెక్టర్ ఉమారాని, డైరెక్టర్ సుజాత ,సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ ,వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సాయికుమార్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్ అధ్యాపక బృందం విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండంలో కక్షసాధింపు పాలన నడుస్తోంది

**○టిబిజికెఎస్ నాయకులను బదిలీల పేరిట ఇబ్బందులు పెడుతున్నారు**
**○రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**



యైటింక్లయిన్ కాలనీ జూలై 19 (జనంసాక్షి) : రామగుండంలో కక్ష సాధింపు పాలన సాగుతుందని, సింగరేణి లో రాజకీయ జ్యోకం ఎక్కువ అయిందని, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులను బదిలీలతో వారిని మానసీకంగా అందోళనకు గురిచేస్తున్నారని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. టి.బి.జి.కె.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి నాయకులు బాలసాని కోమురయ్య బదిలీలు నిలిపి వేయాలని శనివారం ఆర్జీ -2 ఇంచార్జీ జీఎం నేహ్రూ కు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, నాయకులు బాలసాని కొమురయ్యలను అకారణంగా బదిలీ చేయటం అత్యంత విచారకరం అన్నారు. ఎలాంటి ఫిర్యాదులు లేనప్పటికిని ఈ బదిలీలు చేయటం కార్మిక వర్గాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. మాదాసి రామమూర్తికి 13 నెలల సర్వీసు, బాలస్వామి కొమరయ్యకు 8 నెలల సర్వీస్ మాత్రమే ఉంది. పదవి విరమణకు దగ్గరగా ఉన్న సమయంలో బదిలీ చేయటం ఆ కుటుంబాలను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పెట్టి చర్య మాత్రమే అవుతుందన్నారు ఏకపక్షంగా, ఆకారణంగా చేసిన బదిలీలను రాజకీయ ప్రేరేపిత చర్య అని, పనిలో ప్రతిభ, వృత్తిపట్ల నిబద్ధత కలిగిన ఉత్తమ ఉద్యోగులను బదిలీ చేయడం సంస్థకే నష్టదాయకం అన్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం నినాదంతో పనిచేసి సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని, బదిలీ చేసిన వారిని సర్వీస్ కాలాన్ని, వారి పనితీరులను పరిగణలోకి తీసుకొని మానవతా దృక్పథంతో తక్షణమే వారి బదిలీలను నిలుపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిలి శ్రీనివాస్, బేతి చంద్రయ్య, నారాయణదాసు మారుతి, చెరుకు ప్రభాకర్ రెడ్డి, మామిడి తిరుపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో అంబరాన్నంటిన బోనాల సంబరాలు

**○ ప్రతి ఇంట అందరిపై అమ్మ దీవెనలు ఉండాలి**
**○ ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి**



సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :
ప్రతి ఇంట అందరిపై అమ్మవారి దీవెనలు ఉండాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బోనాల పండుగతో పాటు పాఠశాల గ్రూప్ల కెప్టెన్, వైస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విద్యార్థులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగగా నిలుస్తున్న బోనాల పండుగకు విశిష్టత కలిగి ఉందని ఈ పండుగలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు, ఆషాడమాసంలో బోనాల పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని గుర్తు చేశారు. దుర్గాదేవి మాతకు ముందుగా పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అలాగే పాఠశాలలో నాలుగు గ్రూపులకు నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన కెప్టెన్, వైస్ కెప్టెన్ల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి గెలుపొందిన వారికి బ్యాడ్జీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో కెప్టెన్లు వైస్ కెప్టెన్ల పాత్ర కీలకంగా ఉంటుందని విద్యార్థులకు సూచించారు. చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల వేడుకలు అంబారాన్నింటాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆషాడమాస అమ్మవారికి బోనాలు, గోరింటాకు ఉత్సవాలు



**యైటింక్లయిన్ కాలనీ జూలై 19 (జనంసాక్షి) :**
పట్టణములోని శ్రీవాణీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆషాడమాస బోనాలు, గోరింటాకు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు విద్యార్థులు అమ్మవారికి పోచమ్మ గుడికి వెళ్లి బోనం పోశారు. అనంతరం చిన్నారులు పోతరాజు వేషాధారణలతో అందరిని అలరించారు. అలాగే ఆషాడమాస సందర్భంగా బాలికలందరికి మహిళా ఉపాధ్యాయినిలు చిన్నారి చేతులకు గోరింటాకు పెట్టారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మన్ కుమార్, జి. భాగ్యలక్ష్మీ, సీహెచ్. శివకృష్ణ,హెచ్ఎం గూళ్ల మానస ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 19 (జనం సాక్షి) :**
జిల్లా లోని వివిధ కళాశాలలలో 2025-26 సంవత్సరంలో చదువుచున్న అర్హులైన యస్సీ, బిసి, యస్టి, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు ఫ్రెష్ మరియు రెనివల్ ఉపకారవేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు రజిత తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ http://telanganaepass. cgg.gov.in% చేసుకొనుటకు ఈనెల 1వ తేది నుండి సెప్టెంబర్ 30 వ వరకు దరఖాస్తు చేసుకోగలరని ఆమె పేర్కొన్నారు. కావున విద్యార్థిని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# 25న సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

◆సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి దుర్గాప్రసాద్

**యైటింక్లయిన్ కాలనీ జూలై 19 (జనంసాక్షి) :** సింగరేణి ఎస్సీ మాదిగ ఎంప్లాయిస్ అందరూ ఈ నెల 25న ఆర్కే గార్డెన్స్ మార్కెండేయ కాలనీ గోదావరిఖని జరగబోయే మందకృష్ణ సన్మాన కార్యక్రమానికి సింగరేణి ఉద్యోగులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోప్పదండి దుర్గ ప్రసాద్, అధ్యక్షులు బొంకూరి మోహన్‌లు పిలుపునిచ్చారు. శనివారం ఎఎల్‌పి మైన్ కార్మికులను అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోప్పదండి దుర్గ ప్రసాద్ అధ్యక్షులు బొంకూరి మోహన్ ఉద్యోగులు కలుసుకుని ఈనెల 25న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ గోదావరిఖనికి పద్మశ్రీ అవార్డు తీసుకున్నాక మొదటి వస్తున్న సందర్భంగా పెద్ద సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో మాదిగల అస్తిత్వానికి, ఆత్మ గౌరవానికి ప్రతిరూపంగా నిలుస్తూ



మాదిగల ఉద్యోగుల అండగా కష్టాలలో కన్నీళ్ళలో నేనున్నానంటూ గత 30 సంవత్సరాల నుండి సింగరేణి క్షేత్రస్థాయిలో మాదిగ ఉద్యోగుల పక్షాన ఆత్మ గౌరవ యాత్ర నిర్వహించిన ఆయనకు అపూర్వ ఆదరణతో స్వాగతం పలుకడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ఎస్సీ మాదిగ ఎంప్లాయిస్ అందరూ ఈ సన్మాన కార్య క్రమానికి అధికారులు, ఉద్యోగులు పాల్గొనాలని జయప్రదం చేయాలని వారు కోరారు.



## బచపన్ పాఠశాలలో బోనాల సంబరాలు

**యైటీంక్లయిన్ కాలని జూలై 19 (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ పాఠశాలలో ఆషాడ మాస బోనోత్సవాల వేడుకలను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ లావణ్యశ్రీధర్ ఆదేశాల మేరకు శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన బోనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధాయ్య బృందం, విద్యార్థిని, విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేశాలు, పోతురాజుల వేషాధారాణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆనంతరం ఆమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబారాన్నింటింది. ఆనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మంత్ర ముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుధారాణి, నసీమా బేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతాశ్రీ, హరిక, అనుషా, మాధవి, సంధ్యా, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా బోనాల పండగ





**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :** సుల్తానాబాద్ స్వప్న కాలంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు పోతురాజు, అమ్మవారి వేషధరణలు ధరించి తీన్మార్ డప్పుల మధ్య బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అన్నారు. బోనాల పండుగ మతసామరస్యానికి ప్రతీక అని, ఈ పండుగ సమాజంలోని రుగ్మతలను, దుష్టశక్తులను తొలగించి అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో తరతరాలుగా వస్తున్న ఈ బోనాల సంప్రదాయం రోజు రోజుకు మరింత వైభవోపేతంగా మారుతోందని, ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బోనాల పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీవాణి జూనియర్ డిగ్రీ పిజి కళాశాలలో ఘనంగా బోనాలు, గోరింటాకు సంబరాలు

**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :** సుల్తానాబాద్, జూలై 19, పట్టణంలోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ పిజి కళాశాలలో శనివారం బోనాలు గోరింటాకు సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంబరాల్లో విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థినులు రంగురంగుల దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి తీసుకువచ్చారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలను




సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు జానపద నృత్యాలు, పాటలతో అలరించారు. గోరింటాకు సంబరాల్లో భాగంగా విద్యార్థినులు ఒకరి చేతికి ఒకరు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. వివిధ రకాల డిజైన్లతో చేతులను అలంకరించుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శశాంక,మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం చాలా ముఖ్యమని అన్నారు. ఇటువంటి వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్ ,బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



## కరీంనగర్ బాలురు 3 పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ శిబిరం

**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :** మండలంలోని దుబ్బపల్లి గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3 లో వాయిస్ 4 టీం ఆధ్వర్యంలో 8వ, 9వ తరగతి విద్యార్థులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ నెల 10 నుంచి మొదలైన ఈ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో సుమారు 130 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో లాజికల్ థింకింగ్, కమ్యూనికేషన్ నైపుణ్యాలను, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, బ్యాడ్జీలు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో వాయిస్ 4 టీం సభ్యులు, డిప్యూటీ వార్డెన్ మహమ్మద్ ఉస్మాన్, కో ఆర్డినేటర్ షాకీర్ అలీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణానికి 25 కోట్లు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం

**సుల్తానాబాద్,జూలై 19 (జనంసాక్షి) :** జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ అభివృద్ధికి(ఇన్ఫ్రా స్ట్రక్చర్) 25 కోట్లు మంజూరు చేయాలని అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా 750 లైబ్రరీ, లైబ్రరీ అసిస్టెంట్ పోస్టులను పెద్దపెల్లి జిల్లాకు సంబంధించి 25 లైబ్రరీ పోస్టులను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శనివారం తన చాంబర్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ తో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఎంతోమంది నిరుద్యోగ యువతులు టిపిఎస్సి డీఎస్సీ ద్వారా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, నోటిఫికేషన్లు రాకపోవడంతో చెందుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.



# విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి




చొప్పదండి, జూలై 19 (జనం సాక్షి): విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటే జీవితంలో ఉత్తమ ఫలితాలు పొందవచ్చని ఎస్ఐ నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు చొప్పదండి జవహర్ నవోదయ విద్యా లయంలో విద్యాలయ క్లాస్ లీడర్స్ ,హౌస్ లీడర్స్ యొక్క పదవి స్వీకార వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి క్లాస్ లీడర్స్ కి హౌస్ లీడర్స్ కి పదవి స్వీకార బ్యాడ్జీలను ప్రధానం చేశారు.అనంతరం నరేష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలోని నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని తద్వారా సమాజానికి ఉపయోగ పడే పనులు చేయాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ పి. మంగతాయారు మాట్లాడుతూ గతంలో మీ సీనియర్స్ అందరు చక్కగా నాయకత్వ లక్షణాలను కలిగి ఉండి గొప్ప వాళ్ళు అయ్యారు మీరు కూడా చక్కటి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సమాజంలో గొప్ప లీడర్ ఎదగాలని లీడర్స్ బ్యాడ్జీలు అందుకున్న వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం జూలై 19(జనంసాక్షి) ముత్తారం మండలం లక్కారం గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలు కుటుంబాలను శనివారం పరామర్శించారు.లక్కారం మాజీ సర్పంచ్ కుమార్తె అక్షయ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ కాగా అగ్గిమల్ల సతీష్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అదే గ్రామానికి చెందిన నల్లవెల్లి మొగిలి అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి సందర్శించి పూలమాల వేసి, నివాళులర్పించారు.దొంతరవేన ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, నాయకులు జంగపెల్లి రమేష్, కాసిపేట మధున్నయ్య, కాసు సదానందం,బర్ల కుమార్,సంజీవ్, రాజబాబు,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాగ్రి అందజేత...

ముత్తారం జూలై 19 (జనంసాక్షి) ముత్తారం మండలం పోతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో విద్యార్థులకు కావలసిన సామగ్రి అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి పందుల మహేందర్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా శనివారం అతని జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల తోపాటు టిఫిన్ బాక్స్ లను సామాగ్రి కుటుంబ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థి మహేందర్ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు సన్నిహితంగా ఉండేవాడని అతని మంచితనాన్ని జ్ఞాపకార్థాలుగా గుర్తు చేసుకునేందుకు సామాగ్రిని అందజేయడం చాలా సంతోషకరమని అన్నారు.అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మహేందుకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జక్కం శ్రీనివాస్,రాజ్ కుమార్ తోపాటు పూర్వ విద్యార్థులు శ్రవణ్, శివ, బన్ని,ఓంకార్,రిషి,నరేష్, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా బోనాల పండుగ కార్యక్రమాలు

మేడిపల్లి,జూలై 19 (జనంసాక్షి): తెలంగాణ అధికారిక ఉత్సవమైన బోనాల పండుగ ను మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోరుమల్లలో ఆనందోత్సాహ భక్తి శ్రద్ధలతో పాఠశాలలోని సరస్వతి అమ్మవారికివిద్యార్థులు బోనాలు ఘనంగా సమర్పించి బోనాల పండగ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాధ్యాపకురాలు శ్రీమతి కరుణ గారు బోనాల ప్రాముఖ్యత, విశిష్టత ,మన సంస్కృతి ని గురించి విద్యార్థులకు వివరించారు. బోనాలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోరుమల్ల విద్యార్థులు. మేడిపల్లిలోని మోడల్ స్కూల్ లో పలు దేవత మూర్తుల వేషాధరణలో విద్యార్థిని విద్యార్థులు.

# ప్రగతి పాఠశాలలో మాక్ ఎలక్షన్స్

### ప్రజాస్వామ్యానికి విద్యార్థుల ప్రాథమిక అడుగులు..

రాయికల్, జూలై 19(జనం సాక్షి): రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో శనివారం మాక్ ఎలక్షన్లు (ప్రత్యక్ష ఎన్నికలు) నిర్వహించారు.విద్యార్థులు అధ్యక్ష, ఉపాధ్యక్ష, స్పోర్ట్స్ కన్వీనర్ పదవుల కోసం పోటీ పడ్డారు. ఈ సందర్భంగా అభ్యర్థులు తమ అభిప్రాయాలు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం ఎన్నికల హోరాహోరీని తలపించేలా మారింది. ఓటర్లు, ఏజెంట్లు, బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ బూత్‌లు %-% ప్రతీ అంశం వాస్తవ ఎన్నికలలా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులకు చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కలిగించాలి. నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే శక్తి ఈ తరహా కార్యక్రమాల ద్వారానే పెంపొందుతాయి," అని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆసక్తి,చైతన్యాన్ని పెంపొందించింది.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## స్వశక్తి మహిళలను అభినందించిన డిప్యూటీ కమిషనర్..

గోదావరిఖని, జనంసాక్షి : వృథా వస్తువులతో సంపద సృష్టించవచ్చని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఎల్బి నగర్ లో స్వశక్తి మహిళలు తయారు చేసి ప్రదర్శనకు ఉంచిన వేస్ట్ టు ఆర్ట్ వస్తువులను ఆయన పరిశీలించారు.పాతదుస్తులతో కళాత్మక వస్తువులను తయారు చేసిన స్వశక్తి మహిళలను అభినందించారు. వృథా అనుకొని పడేసే వాటితో సృజనాత్మకతో ఆలోచించి కళాత్మక వస్తువులు రూపొందించవచ్చని అన్నారు. అంతముందు దుర్గానగర్ అమృత్‌పార్క్ సందర్శించారు.పార్కు ఆవరణ అంతా శుభ్రం చేయించారు. జనగామ లో పరిసరాల పరిశుభ్రత, తడిచెత్త పొడిచెత్త వేరు చేయడంపై స్థానికులకు అవగాహన కల్పించారు.అలాగే నగరంలో అక్కడక్కడ ఉన్న నిరాశ్రయులు, యాచకులను గుర్తించి నైట్ షెల్టర్ కు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్,మెప్మా టిఎంసి మౌనిక, సిఓ శ్వేత, శమంత, ఊర్మిళ, ప్రియదర్శిని,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్లు, సానిటరీ జవాన్లు, మెప్మా ఆర్పీలు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## 'కృష్ణవేణి' పాఠశాలలో బోనాల పండుగ..



గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక కృష్ణవేణి పాఠశాలలో బోనాల పండుగను సాంస్కృతికంగా.. భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా స్కూల్ డైరెక్టర్ మంజుల -శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేయడం ఎంతో అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారిలో భక్తి, నైతికత,పౌరాణిక జ్ఞానం పెంపొందుతుందన్నారు. ఈ వేడుక విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల భాగస్వామ్యం, నిర్వాహకుల సహకారంతో విజయవంతంగా నిర్వహించామన్నారు.

## బోధన సామర్థ్యాల పరిశీలన

పిట్లం,జూలై19,(జనం సాక్షి) మండల పరిధిలోని పలు పాఠశాలలను శనివారంనాడు మండల విద్యాశాఖధికారి దేవిసింగ్ పరిశీలించారు. బాలికల ప్రాథమిక పాఠశాల పిట్లం,ఉర్దూ మీడియం పాఠశాలలను పరిశీలించారు. అనంతరం బోధన సామర్థ్యాల,మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.యూడైస్ అప్లికేషన్లో విద్యార్థుల వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్,హర్ష,రఫత్,సుల్తానా, ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ హైమద్ పాషా పాల్గొన్నారు.



# ఎంఆర్పీయస్ సంస్థాగత నిర్మాణాలను బలోపేతం చేస్తాం

### ◆కామారెడ్డి జిల్లా "మాదిగ యువసేన(ఎం వై ఎస్) అడహక్ కమిటీ ఏర్పాటు

### ◆ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 19 (జనం సాక్షి) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ లో భాగంగా ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాల సంస్థాగతనిర్మాణాలను జిల్లాలో బలోపేతం చేస్తామని, అందులో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా మాదిగ యువసేన అడహక్ కమిటీ నియామకం జరిగిందని తెలిపారు. మాదిగ యువసేన జిల్లా కన్వీనర్ గా చింతకుంట సాయి వరుణ్ మాదిగ, కో కన్వీనర్ లుగా గుంటిగారి రాజు మాదిగ, పుల్లూరి రాజేందర్ మాదిగ, బక్కోల్ల రాజు మాదిగ, కర్రోల్ల రజినీ కాంత్ మాదిగ లను నియమించడం జరిగిందన్నారు. జూలై 25 న బాన్సువాడ లో మాదిగయువసేన జిల్లా కమిటీని అన్ని మండలాల సమక్షంలో ఎన్నుకోవడం జరిగుతుందని తెలియ జేశారు. ముప్పై సంవత్సరాల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక నిర్మాణాల ద్వారా అనేక పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిందని పీడిత వర్గప్రజలు పట్ల పార్టీలు ప్రభుత్వాల నిర్లక్ష్య విధానాల వల్ల నిరంతర పోరాటాలు చేయక తప్పడం లేదని, అందుకే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల తో పాటు గా వికలాంగులు చేయూత పెన్షన్ దారుల కమిటీల నియామకాలు జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నామని, ఆగష్టు 13 న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పెంచిన పెన్షన్ లను బకాయి లతో పాటు తక్షణమే అమలు చేయాలని "వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మరో గర్జన" నిర్వహించడం జరిగుతుందని తెలియ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా యువసేన నాయకులతో పాటు గా శ్రీకాంత్, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

**పెద్ద కొడప్గల్ జులై 19 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి, ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పిలుపునిచ్చారు. శనివారం పెద్ద కొడప్గల్ మండలంలోని జగన్నాథ్ పల్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ... వృక్షాల శాతం తక్కువగా ఉండడంతో పర్యావరణ సమస్యలు పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. చెట్ల శాతం పెరిగితే మనుషులకే కాకుండా జంతువులు కూడా జీవించడానికి అనుకూల వాతావరణం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలైన నాటి వాటిని జాగ్రత్తగా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు శామప్ప, మొగల గౌడ్, పండరి, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టిక ప్రకారమే సేవలందించాలి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 19 (జనం సాక్షి) :** నిజామాబాద్ నగరంలో న్యూ అంబేద్కర్ భవన్ లో నిజామాబాద్ ఉత్తర మరియు దక్షిణ మండలాల పరిధిలోనికి వచ్చే మీసేవ కేంద్ర నిర్వాహకుల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేందర్విచ్చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ఉత్తర తహసిల్దార్ బి విజయ కాంత్ రావ్ మరియు దక్షిణ తాసిల్దార్ జె బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ఉన్న మీసేవ సెంటర్లు ప్రభుత్వం నిర్దేశించిన సేవలను మరియు ధరల పట్టిక ప్రకారం మాత్రమే సేవలు అందించాలని తెలిపారు. అదనంగా రుసుము స్వీకరించినట్టు ఫిర్యాదు వస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మరియు దరఖాస్తు స్వీకరించి సమయంలో అన్ని దస్తావేజులను ధృవపాత్రాలను పరిశీలించి అప్లోడ్ చేయవలెనని తెలిపారు. రేషన్ కార్డుల జారీకి మధ్యవర్తులు ఎవరైనా ఉంటె వారిపైన కేసు నమోదు చేయబడుననీ తెలిపారు. కావున జాగ్రత్త వహించి ఎలాంటి తప్పిదాలు, ఫిర్యాదులు లేకుండా ఉండాలని ఆర్డిఓ తెలిపారు. ఈ సమావేశంలో నిజాంబాద్ ఉత్తర మరియు దక్షిణ మండల అందరి మీసేవ ఆపరేటర్లు యాజమాన్యాలు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న పోచారం భాస్కర్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 19 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూర్ మండలం లోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్బంగా అయన ఆలయలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అయన వెంట ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు, నర్సరాజు, సాయిబాబా, సత్యనారాయణ, స్థానిక నాయకులు, భక్తులు ఉన్నారు.

## యువ నాయకుడి ఆత్మీయ ఓదార్పు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 19 (జనం సాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోని బాన్సువాడ నియోజకవర్గంలో గల వర్ని, బాన్సువాడ రూరల్ మండలాలలో పలువురు ఆత్మీయుల కుటుంబ సభ్యులను నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్బంగా నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోకల్ దాస్ తండా మాజీ సర్పంచ్ బర్యా నాయక్ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం వారి ఇంటికి వెళ్లి బర్యా నాయక్ ను పరామర్శించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం హన్మాజీపేట మాజీ ఉప సర్పంచ్ రంగరి సాయిరాం తల్లి నరసవ్వ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. హన్మాజీపేట్ మాజీ సర్పంచ్ బాలయ్య గారు గత వారం రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేసుకున్నారు శనివారం వారి ఇంటికి వెళ్లి బాలయ్య ను పరామర్శించారు. బాన్సువాడ మండలం సంగోజిపేట్ గ్రామస్థులు నాగభూషణం తల్లి పెంటవ్వ గారు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు, శనివారం నాగభూషణం ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఈ - సమాన్స్ నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి

### -పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 19 (జనం సాక్షి) :** ఈ – సమాన్స్ నిర్వహణపై పోలీస్ సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లకు " ఈ – సమాన్స్ " శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి కేసులో సంబంధిత వ్యక్తులకు సమయానుగుణంగా ఈ సమాన్స్ జారీ చేయాలన్నారు. పారదర్శకత, వేగవంతమైన సేవలకై టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సంబంధిత డిజిటల్ ప్లాట్ ఫామ్లను వాడడంలో శిక్షణ తీసుకుని ప్రతి ఆదేశాన్ని రికార్డు చేయాలని సూచించారు. సంబంధిత అన్ని కోర్టుల నుండి సమన్సు జారీ చేసిన వాటిని అట్టి సమాన్స్ లను పోలీస్ స్టేషన్లో వారు డౌన్లోడ్ చేసుకుని ఆ సమాన్స్ ను వాటిని త్వరితగతిన సర్వ్ చేయాలని తెలిపారు. ఈ శిక్షణను సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ పూర్తి అయిన అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ లకు ఈ శిక్షణ గురించి క్లుప్తంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్యాం కుమార్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని కోర్ డ్యూటీ ఆఫీసర్లు, ఐటి కోర్స్ పాల్గొన్నారు.

